షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.

డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
ఫోన్ : 0861 - 2340032



స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 49 5-12-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




a ★★★ hotel with 5 star comforts

D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777


## జూనియర్లలో తెగింపు!

**వైఎస్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రాతిపదికగా ఎన్నికలలో గెలిచి చూపిస్తామని, టిఆర్ఎస్ వంటి వేర్పాటువాద శక్తుల అవసరం ఎంత మాత్రం లేదంటున్నారు తెలంగాణా జూనియర్ కాంగ్రెస్ నాయకులు.**

టిఆర్ఎస్‌తో పొత్తు లేకుంటే గెలవడం కష్టమని తెలంగాణా సీనియర్లు గోల చేస్తుంటే, అదే ప్రాంతానికి చెందిన జూనియర్లు మాత్రం ఎవరి సహకారం అవసరం లేకుండా గెలిచి చూపిస్తామనే తెగింపు ప్రదర్శిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, కూనప్ప, మంత్రిణి సబితా ఇంద్రారెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి మద్దతుగా ఎల్‌టిటిఇ ఆత్మాహుతి దళం వలె సీనియర్ల మీద ఎదురుదాడి జరుపుతున్నారు. వైఎస్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రాతిపదికగా ఎన్నికలలో గెలిచి చూపిస్తామని, టిఆర్ఎస్ వంటి వేర్పాటువాద శక్తుల అవసరం ఎంతమాత్రం లేకుండానే తెలంగాణాలో మెజార్టీస్థానాలు సాధిస్తామని శపథాలు చేస్తున్నారు. వారిది ఆత్మవిశ్వాసమో, అతివిశ్వాసమో లేక వైఎస్ పలకమన్న చిలక పలుకులో తెలియదు కానీ ఈ జూనియర్ల వేగానికి పిసిసి అధ్యక్షుడు కూడా బిత్తర పోతున్నాడు.

అయితే కోస్తా జిల్లాలలోని ఇదే రకం వైఎస్ విధేయవర్గంలో మాత్రమే ఈ ధీమా కన్పించడం లేదు. చిరంజీవి ఒకపక్క, టిడిపి, వామపక్షాల కూటమి మరొకపక్క వారి గుండెలలో గుబులు రేపుతున్నాయి. తెలంగాణా జూనియర్లు మాట్లాడినంత ధీమాగా ఎన్నికల విజయం గురించి వారు పలకడం లేదు.

## యనమల రాజీపడ్డాడా?

**శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి యనమల రామకృష్ణుడు అధ్యక్షుడు. ఆ కమిటీ ముందుకు ఎల్లంపల్లి రికార్డులు తెప్పించి పరిశీలించాలని తెలుగుదేశం పార్టీ వ్యూహం పన్నింది. అయితే ఆయన కమిటీ సమావేశానికి రాకుండా వైద్య పరీక్షలకని మద్రాసుకు వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తున్నది.**

తెలుగుదేశం సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు ఎల్లంపల్లి టెండర్ల కుంభకోణం విషయంలో రాజీ పడ్డాడన్న గుసగుసలు తెలుగుదేశం వర్గాలలోనే విన్పిస్తున్నాయి. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ టెండర్లలో పెద్ద ఎత్తున గోల్మాల్ జరిగిందని తెలుగుదేశం పార్టీ చాలాకాలం నుంచి అలజడి చేస్తున్నది. రాత్రికి రాత్రి 350 కోట్ల రూపాయల మేర అంచనా పెంచి కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చారన్నది ఆరోపణ. దీనిపై అసెంబ్లీ లోపల బయట చాలా పెద్ద రచ్చ నడిచింది. శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి యనమల రామకృష్ణుడు అధ్యక్షుడు. ఆ కమిటీ ముందుకు ఎల్లంపల్లి రికార్డులు తెప్పించి పరిశీలించాలని తెలుగుదేశం పార్టీ వ్యూహం పన్నింది. అయితే, అవి చాలాకాలంగా లోకాయుక్త పరిశీలనలో వున్నందువల్ల అందుబాటు కాలేదు.

ఇప్పుడు లోకాయుక్త నివేదిక సిద్ధమైంది కాబట్టి రికార్డులను పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి సమర్పించారు అధికారులు.

అయితే వాటిని పరిశీలించవలసిన సమావేశానికి యనమల రామకృష్ణుడు గైర్హాజరైనారు. మద్రాసులో



వైద్య పరీక్షలకు వెళ్తున్నాను కాబట్టి, తాను రాలేనని ముందుగానే చెప్పాడట. అది అవకాశంగా తెలుసుకొని కాంగ్రెస్ సభ్యులు కనుమూరి బాపిరాజును సమావేశానికి అధ్యక్షుడిగా పెట్టి, ఎల్లంపల్లి రికార్డులలో తప్పులేవీ లేవని ఒక తీర్మానం వ్రాసి పారేశారు. తెలుగుదేశానికి ఇది వూహించని దెబ్బ. వైఎస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టగల కీలకమైన రికార్డులు తమ చేతికి దొరికినా సక్రమంగా వాడుకోలేక పోయామని ఆవేదన చెందుతున్నారు వారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిందా, లేక యనమల రామకృష్ణుడు ప్రభుత్వ పక్షంతో కానీ, ఎల్లంపల్లి కాంట్రాక్టర్లతో కానీ రాజీ పడి, ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్‌కు సహకరించారా అన్న చర్చ నడుస్తున్నది. తాను వైద్య పరీక్షల కోసమే వెళ్లాను తప్ప, ఇందులో తాను రాజీ పడడం అంటూ ఏమీ జరగలేదని యనమల పదే పదే చెప్తున్నా ఆయన వాదనను ఎవరూ విశ్వసించడం లేదు. తన శీలాన్ని నిరూపించుకోవాల్సిన దీన స్థితిలో పడిపోయాడు యనమల. నిజానిజాలు ఆయన అంతరాత్మకు మాత్రమే తెలుస్తాయి.

## ఉత్తరక్రియలు



స్వర్గీయ శ్రీ టి.వి. నారాయణ గారు
రిటైర్డ్ ఇంజనీరు, నెల్లూరు.

మా ఇంటి దైవం, మా ఉన్నతికి కారకులు
శ్రీ టి.వి. నారాయణ గారు
తేది 29-11-2008 శనివారం నాడు స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

తేది 8-12-2008 సోమవారం దశాహస్సు
డోర్‌నెం. 27/1/1026 వాసవినగర్, బాలాజీనగర్, నెల్లూరు లోని
మా స్వగృహమునందు జరుగును.

కుమారులు

టి.వి.సుబ్బారావు — టి.వి. కృష్ణప్రసాద్
టి.వి. శ్రీనివాసరావు — టి.వి. సురేష్ కుమార్

ఫోన్ : 0861 - 2334260, 99484 30808


ఈ ప్రకటన విలువ 10 రూపాయలు




- 8 రకాల ఆయుర్వేద గుణాలు కలిగి "సల్ఫర్ కాంపౌండ్స్" విడుదలచేయు సూక్ష్మ క్రిములను నాశనం చేస్తుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల నుండి రక్తం వచ్చుటను నివారిస్తుంది.
- ప్రపంచ వ్యాప్తంగా దంత వైద్యులచే ఆమోదించబడిన "పొటాషియం నైట్రేట్" కలిగి పళ్ళ జివ్వుమనే సమస్యను సమర్థవంతంగా అరికడుతుంది.

12.12.2008వ తేది సాయంత్రం 6 గంటలలోపు ఈ ప్రకటన కటింగ్ మీ దగ్గరలోని ప్రముఖ షాపులలో ఇచ్చి 100 గ్రాముల **SENSORA Tooth Paste** కొనుగోలుపై 10 రూపాయలు తగ్గింపు పొందండి.

Dear retailer, please deduct Rs.10/- on production of this Advertisement cutting.
You will get the reimbursement from Sairam Medical Agencies/ Aishwarya Enterprises.
ph : 0861-3228141, 9290037306

## వర్షాల్లో మరమ్మత్తులు!

దాహం వేసినప్పుడు బావి త్రవ్వ కొన్నట్లుగా వుంది వెంకటగిరి నియోజక వర్గంలో నీటిపారుదలశాఖ అధికారుల తీరు. నియోజకవర్గంలోని చెరువుల మరమ్మత్తులకు టెండర్లు పిలిచారు. ఎఫ్‌డిఆర్ నిధులతో వెంకటగిరి ప్రాంతంలోని పాలకొండ సత్రం, చల్లాతమ్మ చెరువు, తాళపల్లి, చింతగుంట,

### ఇరిగేషన్ అధికారులకు బుర్రపనిచేస్తుందా?

మన్నూరు, గొట్టికాడు, కైవల్య, ఆనకట్ట మరమ్మత్తులకు నవంబర్ నెల మొదటి వారంలో టెండర్లు పూర్తయ్యాయి. ఓజిలి మండలంలోని విజయానెల్లూరు, అత్తివరం, యాచవరం, తిరుమలపూడి, నాయుడుపేట మండలం ద్వారకాపురం చెరువుల మరమ్మత్తులకు మొత్తం 36 లక్షల రూపాయలకు టెండర్లు జరిగాయి. తీరా ఆయా చెరువుల మరమ్మత్తులకు చర్యలు చేపడుతున్న తరుణంలో వర్షాలు జోరందుకోవడంతో ఈ

తరువ 14వ పేజీలో



స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి వర్థంతి సందర్భంగా నెల్లూరులోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న చెంచలబాబుయాదవ్, రఘురామ్‌ముదిరాజ్, ఉడతా వెంకట్రావ్, బాలసుధాకర్, ప్రమిద శ్రీనివాసులు, వంగా కృష్ణ, కె.శ్రీనివాసులు.

## చేనేతకు చేయూత ఏది?

చేనేత కార్మికులకు తగిన ప్రోత్సాహం అందిస్తామని, వారి ఉత్పత్తులకు తగిన మార్కెట్ కల్పిస్తామని ప్రభుత్వం పదేపదే చెపుతున్నా ఆచరణలో మాత్రం విఫలమౌతున్నది. అందుకు వెంకటగిరిలో నిరుపయోగంగా వున్న చేనేత సామాజిక భవనం ఒక ఉదాహరణ. 14 సంవత్సరాల క్రిందట పార్ల

### మూతపడిన సామాజిక భవనం

మెంటు సభ్యుడు చింతామోహన్ కోటాలోని నిధులతో క్రాస్‌రోడ్డు వద్ద 8లక్షల రూపాయలతో ఈ భవనాన్ని నిర్మించారు. చేనేతలు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు వీలుగాను, చేతివృత్తులపై తగిన శిక్షణ నిచ్చేందుకు ఉపయోగంగా వుంటుందన్న ఉద్దేశ్యంతో దీనిని నిర్మించినా అది ప్రారంభించిన తర్వాత మూతపడింది. లక్షలు వెచ్చించి కట్టిన భవనం చేనేత కార్మికులకు పనికివచ్చేలా, వారికి తగిన ప్రోత్సా

తరువ 14వ పేజీలో

## పొదలకూరు బస్టాండ్ సొగసు చూడతరమా?

పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందంగా వుంది మండల కేంద్రమైన పొదలకూరు పరిస్థితి. అసలే దెబ్బతిన్న రోడ్లు, ఆక్రమణలతో కుంచించుకొని పోయిన రహదారులను చూస్తే పొదలకూరు ఎంత సుందర ముదనష్టంగా వుందో తెలిసిపోతుంది. ముఖ్యంగా బస్టాండు గూర్చి చెప్పుకోవాలి. నిత్యం వందలాది మంది ప్రయాణీకులతో కిటకిటలాడే పొదలకూరు బస్టాండును చూసినట్లయితే రోత పుడుతుంది. దశాబ్దాలుగా ఎలాంటి అభివృద్ధి లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు వర్షం పడితే రొచ్చుగుంటగా మారి ప్రయాణీకుల పాలిట శాపంగా పరిణమించింది. ప్రయాణీకులు కొద్దిసేపు వేచి చూసేందుకు తగిన వసతి లేదు. మహిళలకు మరుగుదొడ్డి సౌకర్యం

### చూస్తే రోత పుడుతోంది!

లేదు. బస్టాండు నిండా కుళ్ళిపోయిన టమోటాలు, ఇతర కూరగాయలతో దుర్గంధం వెదజల్లుతూ నిలబడాలంటేనే కష్టంగా వుంటోంది. బస్సుల కోసం ఎదురుచూస్తూ నిలబడ్డ తమకు అక్కడ వుండే వ్యాపారుల నుంచి చీత్కారాలు ఎదురౌతున్నాయని ప్రయాణీకులు వాపోతున్నారు. పొదలకూరులో మరోవైపు అక్రమణలపర్వం కొనసాగుతోంది. బస్టాండు స్థలం, పంచాయతీ స్థలం, పంచాయతీరాజ్ స్థలం, రోడ్లు, బందెలదొడ్డి, ఆర్‌అండ్‌బి స్థలం మొదలు పార్కు కోసం కేటాయించిన స్థలం, చెరువు, పిడబ్ల్యుడి స్థలాలు, చివరకు స్మశాన స్థలం కూడా ఆక్రమణలకు గురౌతున్నది. కబ్జాదారులు కనిపించిన ప్రభుత్వ స్థలాలు, స్మశాన స్థలాలు ఆక్రమిస్తున్నా అడ్డుకొనే అధికారులుగాని, పోలీసులుగాని లేకపోవడంతో ప్రజలు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు.



ఇటీవల కురిసిన వర్షాలకు నెల్లూరు ఇరుగోళమ్మ గుడి ప్రాంతంలో కూలిన పూరిగుడిసెలు.




వర్షాలకు నష్టపోయిన తమను ఆదుకోవాలని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న చేనేత కార్మికులు.

## బహిరంగ మార్కెట్‌లో రేషన్‌బియ్యం

ఆత్మకూరులో రేషన్‌షాపు డీలర్ల వ్యవహారం నానాటికి శృతిమించి పోతున్నది. కొన్ని సంవత్సరాలుగా రేషన్‌షాపులను పెట్టుకొని కిరోసిన్, బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడంలో సిద్ధహస్తులైన వీరికి క్రొత్తగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలోబియ్యం పథకం కల్పవృక్షమైంది. పేద ప్రజల కోసం అందిస్తున్న ఈ బియ్యాన్ని వీరు 19 రూపాయల లెక్కన బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నారంటే ఎంతగా బరితెగించి ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం సరఫరా చేసే రెండు రూపాయల బియ్యాన్ని అలాగే చిల్లర అంగళ్లకు పంపడం, లేకపోతే ఈ బియ్యాన్ని పాలిష్ చేసి ఇతర బియ్యా

### ఆత్మకూరు డీలర్ల వ్యాపారం

లతో కల్తీ చేసి అమ్మకాలు సాగించడం ఆత్మకూరు పట్టణంలో జోరుగా సాగుతున్న వ్యవహారం. మరోవైపు మండలంలో పలు రేషన్‌షాపులను బినామీ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. వీరికి వత్తాసు పలుకుతున్న అధికారులనే ఇన్‌ఛార్జీలుగా రేషన్‌షాపులకు వేస్తుండడంతో అధికారులతో కలసి డీలర్లు

తరువ 14వ పేజీలో

## ముత్తుకూరులో మరో కబ్జా!

ఖాళీస్థలం కన్పిస్తే కబ్జా చేయడం ఇటీవల కాలంలో జిల్లాలో ఎక్కువై పోయింది. అది ప్రభుత్వ స్థలమైనా, ప్రైవేట్ స్థలమైనా వెనుకాడడం లేదు భూకబ్జాదారులు. అలాంటి కబ్జాలపర్వమే ముత్తుకూరులో చోటు చేసుకొంటున్నది. నాలుగేళ్ల క్రిందట ఎస్సీ విద్యార్థుల వసతిగృహాన్ని నిర్మించేందుకు స్థలాన్ని సేకరించారు అధికారులు. ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని సర్వేనెంబరు 485లో 60 సెంట్లలను కేటాయించారు. భవన నిర్మాణాన్ని చేపట్టినా పునాదులతోనే ఆగిపోయింది. అప్పటి నుంచి హాస్టల్ భవన నిర్మాణానికి గ్రహణం పట్టింది. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవ

### హాస్టల్ స్థలంలో పూరిపాకలు

డంతో ఈ స్థలం నిరుపయోగంగా వుండడంతో కబ్జాదారుల కన్ను ఆ స్థలంపై పడింది. రాత్రికి రాత్రి కొందరు పూరిపాకలు వేశారు. ఆలస్యంగా మేల్కొన్న అధికారులు వాటిని తొలగించారు. భవిష్యత్తులో మరెవరూ దురాక్రమణ చేయకుండా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో తిరిగి ఆ స్థలాన్ని

తరువ 14వ పేజీలో



కావలికి సమీపంలోని ముసునూరులో టాటా కంపెనీ ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్ పద్మావతి మోటార్స్‌ను ప్రారంభిస్తున్న టాటా కంపెనీ రీజనల్ మేనేజర్ (కస్టమర్ సపోర్ట్) ఎలంగో. ప్రక్కన పద్మావతి మోటార్స్ అధినేత రమేష్‌బాబురెడ్డి.

# ఎయిడ్స్‌ను అదుపు చేసేదెలా?

## ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులన్నీ స్వాహా



నామ్‌కేవాస్తేగా ఈ కేంద్రం.

తెలిసీ తెలియక చేసే తప్పుకు ప్రాణాలు తీసేసే మహమ్మారి ఎయిడ్స్ వ్యాధిరాకుండా జనాన్ని జాగృతం చేయను ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న నిధులు జిల్లాలో పేలపిండి రామార్పణమన్నట్లవుతున్నాయి. నెల్లూరు జిల్లా రాష్ట్రంలో ఎయిడ్స్ బాధిత వ్యాధిగ్రస్తుల జాబితాలో మొదటి ఐదు స్థానాల్లో ఒకటిగా నిలచివుంది. ఈ వ్యాధి ప్రమాదకరస్థాయిని చేరుతున్నా నియంత్రణకు తీసుకొంటున్న చర్యలు నామమాత్రమవుతున్నాయి. జిల్లాలో ఎయిడ్స్‌వ్యాధి రాకుండా జనాన్ని జాగృతం చేసే బాధ్యతలు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఐదు సంస్థలకు అప్పగించింది. డ్యూటీస్ సంస్థ, చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ, సపోర్ట్, భవానీ ఎయిడ్స్ బాధితుల పునరావాస కేంద్రం, నెహ్రూ యువ కేంద్రానికి నిధులందుతున్నాయి. విదేశీ సంస్థల నిధులు వరల్డ్ విజన్, ఆశానికేతన్, జాగృతి, ఇందిర మహిళా మండళ్లకు ఇస్తున్నాయి. కానీ వీటిలో ఒక్క సంస్థా చిత్తశుద్ధిగా బాధ్యతలు నిర్వర్తించడం లేదు. డ్యూటీస్ సంస్థ హిజ్రాలలో చైతన్యం తీసుకవచ్చే బాధ్యతలు చేపట్టాలి. నెహ్రూయువ కేంద్రం జాతీయ రహదారులపై ట్రక్కు డ్రైవర్లలో చైతన్యం తేవాలి. చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ వీధి పిల్లల్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే బాధ్యతలు చేపట్టాలి. కానీ ఈ సంస్థలన్నీ నిధులు దిగమింగేస్తున్నాయే తప్ప నిర్వర్తించాల్సిన పనులను నిజాయితీగా చేయడం లేదు. డిశంబర్ 1వ తేదీ ప్రభుత్వం నేతృత్వంలో జరిగే ప్రదర్శనలో మాత్రం ఈ సంఘాల బ్యానర్లు, వీటిని పట్టుకొన్న కొంతమంది మనుషులు కనపడుతున్నారు. ఇదే తీరున ఎయిడ్స్ నిధులు తినేస్తూపోతే ఈ వ్యాధి బాధితులతో జిల్లా మొదటి స్థానంలో నిలచినా ఆశ్చర్యపోనక్కరలేదు.


మూతపడిన సండే మార్కెట్.


ఏసి మార్కెట్‌లో దుకాణాదారుని పరుష ప్రవర్తన.

# నెల్లూరు మార్కెట్లలో రౌడీయిజం!

నెల్లూరు మార్కెట్లలో రౌడీయిజం రాజ్యమేలుతుంది. మార్కెట్లను శాసిస్తున్న అరాచకశక్తుల మూలంగానే వ్యాపారస్తులు కొనుగోలుదారుల పట్ల అమర్యాదగా మాట్లాడడం, గొడవ పెట్టుకోవడం వంటివి చేస్తున్నారు. ఎసి కూరగాయల మార్కెట్, డైకస్ రోడ్డులోని చేపలు, మాంసం మార్కెట్లలోని వ్యాపారస్తులు కొనుగోలుదారులతో అతిగా ప్రవర్తిస్తారని ఇదివరకే పేరుగాంచారు. ఇప్పుడు వీరి సరసన సండే మార్కెట్ వ్యాపారులు చేరారు. 27వ తేదీ సండే మార్కెట్‌కు కోటమిట్ట ప్రాంతానికి చెందిన బాసిత్ తన భార్యతో కలసి గొడుగు కొనను వెళ్లాడు. బాసిత్ అడిగిన రేటు దుకాణాదారుడికి కోపం తెప్పించింది. దీంతో అతను తమిళంలో ప్రక్కనున్న బాసిత్ భార్య గూర్చి గలీజు వ్యాఖ్య చేశాడు. దీన్ని తట్టుకోలేకపోయిన బాసిత్ వ్యాపారితో ఘర్షణకు దిగడం, వ్యాపారులంతా కలసి అతన్ని కొట్టడంతో 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తీసుకవెళ్లాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న బాసిత్ బావమరిది షాబుద్దీన్ వారి బంధువులు సండే మార్కెట్‌కు వచ్చి వ్యాపారులతో గొడవ పెట్టుకొన్నారు. కొన్ని షాపుల్లోని సరుకు తీసి బయట పారవేశారుతప్ప పట్టుకపోయింది లేదు. తమిళ వ్యాపారస్తులు ఎక్కువగా వుండే ఈ మార్కెట్‌ను తన కనుసన్నలలో నడిపే నాయకుడు కిషోర్‌బాబు ఈ వ్యవహారాన్ని సర్దుబాటు చేయాల్సిందిపోయి ఇంకాస్త పెద్దదయ్యేలా చేశాడు. దీని మూలంగా 27వ తేదీ నుంచి సండే మార్కెట్ మూతబడి 4తేది తెరిచారు.

**వ్యాపారం చేసుకొనేవారికి ఇంత పొగరు పనికిరాదు**

మద్రాస్ బస్టాండ్ వద్ద గల ఎసి కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులకు రౌడీషీటర్ మార్కెట్ నాగేశ్వరరావుతోపాటు ఈ మధ్య ఎమ్మెల్యే కూడా అండగా నిలబడుతున్నారు. ఈ మార్కెట్‌లో కొనుగోలుదారులను సరకులో చేయి పెట్టనివ్వరు. అరకేజి కంటే తక్కువ ఇవ్వరు. తూకం సరిగ్గా వుండదు. ఎవ

కొరవ 14వ పేజీలో

# పెచ్చుపెరిగిన వ్యభిచారం!


పోలీసుల అదుపులో వ్యభిచారులు (ఫైల్ ఫోటో)

నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో సెక్స్‌వర్కర్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. గడిచిన 11 నెలల్లో పోలీసులకు పోలిడి అంది అరెస్ట్ చేసిన వ్యభిచారుల సంఖ్య 320కి దాటింది. హైటెక్ పద్ధతులు, అధికారపార్టీ నాయకుల అండతో నడుస్తున్న వ్యభిచార గృహాల వైపు పోలీసులు ఇప్పటికీ వెళ్లలేక పోతున్నారు. విజయవాడ, చీరాల, వరంగల్, రాజమండ్రి, కాకినాడ ప్రాంతాల నుండి సెక్స్ వర్కర్లను తీసుకొచ్చి కొందరు నెల్లూరులో వ్యాపారం చేస్తున్నారు. వరంగల్‌కు దగ్గర గ్రామమైన వంగపహాడ్ ఈ మధ్య అతిపెద్ద వ్యభిచార కేంద్రంగా పేరుగాంచింది. ఈ గ్రామంలో 14 ఏళ్ల నుండి 40 ఏళ్ల వయస్సులోవు సెక్స్‌వర్కర్లు వుంటారు. వీరిలో పలువురు నెల్లూరులో వున్నారన్న సమాచారం పోలీసులకు తెలుసు. అయినా పట్టించుకోరు. స్థానిక సెక్స్ వర్కర్లు కనకమహల్, నర్తకి థియేటర్ల పరిసర ప్రాంతాలు, ఆత్మకూరు, ముత్తుకూరు బస్టాండ్లు, మూడు వేళ్ల వీధిలో విటులను ఆకర్షిస్తూ కనపడుతుంటారు. స్థానిక సెక్స్‌వర్కర్లు పేదరికం, తల్లితం

**ఈ యేడాదిలో రికార్డు స్థాయిలో 320 మంది అరెస్టు**

కొరవ 14వ పేజీలో





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.
1-12-2008 నుండి 31-3-2009 కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/-
జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు
వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

# నాదస్వర వాదనలో తిరుగులేని సోదరులు!

నెల్లూరు నవాబుపేటకు చెందిన మోవిడి వెంకటరాజు, మల్లిఖార్జున కులవృత్తిని దైవంగా భావించి దానినే నమ్ముకొని జీవనం సాగించడంతోపాటు తమకు ఎంతో ఇష్టమైన నాదస్వరాన్ని వీనులవిందుగా వాయిస్తూ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్నారు.

సంగీత, సాహిత్యాలలో సింహపురి కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేసినవారు ఎందరో వున్నారు. వాద్యసంగీతం, గాత్రం ఇలా తమతమ రంగాలలో నిష్ణాతులైన వారికి ఈ సీమలో కొదువే లేదు. నగరంలో



నాదస్వర విద్వాంసులు మోవిడి వెంకటరాజు, మల్లిఖార్జున.

జన్మించిన ఇరువురు సోదరులు సంగీతాన్ని అందులోనూ నాదస్వరాన్ని తమ ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా భావిస్తూ సంగీత సరస్వతిని ప్రాణంగా, సంగీత సాధనే ధ్యేయంగా ఆ రంగంలోనే లబ్ధప్రతిష్టులైనారు. వీరే నవాబుపేటకు చెందిన మోవిడి వెంకటరాజు, మల్లిఖార్జున. కులవృత్తిని దైవంగా భావించి దానినే నమ్ముకొని జీవనం సాగించడంతోపాటు తమకు ఎంతో ఇష్టమైన నాదస్వరాన్ని వీనుల విందుగా వాయిస్తూ జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్నారు. మోవిడి మస్తానమ్మ, దేవరాజుల సంతానంగా జన్మించిన ఈ సోదరులిద్దరికి సంగీతం అంటే ప్రాణం. చిన్ననాటినుంచే సంగీత సాధన చేయాలన్న తపనతో, తండ్రి అడుగుజాడల్లో నడిచేవారు. వీరి తండ్రి దేవరాజులు నాదస్వరాన్ని పలికించడంలో నిష్ణాతులు. తండ్రి వాయించడాన్ని చూసి తాము ఆ వాయిద్యాన్ని నేర్చుకోవాలన్న పట్టుదల మోవిడి సోదరుల్లో పెరిగింది. అదే వారిని నేడు జాతీయస్థాయిలో నాదస్వరవాద్య కచ్చేరీలు చేయిస్తుంది.

ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో 'ఏ' గ్రేడ్ ఆర్టిస్టులైన వెంకటరాజు, మల్లిఖార్జునరాజులు తండ్రిని గురువుగా భావించి ఆయన వద్దే నాదస్వర సంగీతంలో ఓనమాలు దిద్దారు. అక్కడ నుంచి శ్రీరంగంలో నాదస్వర వాయిద్యంలో దక్షిణ భారతదేశంలోనే పేరెన్నికగన్న ఎకెసి.నటరాజన్ వద్ద ఐదు సంవత్సరాల పాటు శిక్షణ తీసుకొని, నాదస్వరాన్ని కమ్మగా, వినసొంపుగా ఎలా పలికించాలో మెళకువలు తెలుసుకొన్నారు. శిష్యులుగా చేరిన ఈ సోదరులనే తనకు కచ్చేరీలు నిర్వహించడంలో సహాయకులుగా నటరాజన్ తీసుకొన్నాడంటే వీరి ప్రతిభను అర్థం చేసుకోవచ్చు. ఆయనతో కలిసి దేశంలోనూ, శ్రీలంకలోని వివిధ ప్రాంతాలలో సంగీత కచ్చేరీలు చేశారు మోవిడి బ్రదర్స్.

నగుమోము కనలే... అని త్యాగరాజస్వామి కృతిని, అన్నమయ్య కీర్తనలు ఎలాంటి వాటినైనా అలవోకగా, ఎంతో హృద్యంగా నాదస్వరంలో విన్పించడం ఈ సోదరులకే చెల్లింది. రాష్ట్రంలోని హైదరాబాద్, వైజాగ్‌లలో వివిధ కార్యక్రమాల సందర్భంగా, తిరుమల బ్రహ్మోత్సవాలలోనూ వీరు నాదస్వరాన్ని వాయించి అశేష జనవాహినిని మంత్ర ముగ్ధులను చేశారు. 500పైగా కచ్చేరీలు నిర్వహించిన వీరు పలుసంస్థలు, దాతల నుంచి అవార్డులు, సన్మాన

కొరవ 14వ పేజీలో

# షుగర్‌వ్యాధిగ్రస్తులకు బలవర్థక ఆహారం జెరిటిన్-డి!

షుగర్‌వ్యాధిగ్రస్తులు ఎక్కువగా గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, కీళ్ల నొప్పులతో నీరసంగా వుంటారు. వీరిలో ఉత్సాహం వురకలేసేందుకు సోయాప్రొటీన్, గ్లూకోమినా, కోబాల్, అమిన్, ఫైబర్ వంటి పోషకపదార్థాలతో తయారుచేసిందే జెరిటిన్-డి.

దేశంలో షుగర్‌వ్యాధి చాప క్రింద నీరులా విస్తరిస్తున్నది. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు షుగర్‌వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో చక్కెరవ్యాధిగ్రస్తుల శాతం అధికంగానే వుంది. యాంత్రికమైన జీవన పయనంలో శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం, పనిఒత్తిడి, మితిమీరిన ఆహారపుటలవాట్లు, ఊబకాయం తదితరాల వలన షుగర్ వ్యాధి వస్తున్నదనేది శాస్త్రవేత్తల అభిప్రాయం. తాత, తండ్రుల వద్ద నుంచి వారసత్వంగా ఈ చక్కెరవ్యాధి సంక్రమిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో యువకులు సైతం చిన్న వయసులోనే డయాబెటీస్‌కు గురౌతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తుల కోసం చక్కెర శాతం తక్కువ వుండే ఆహార పదార్థాలు పలురకాలను పలుకంపెనీలు అందిస్తున్నాయి. అయితే షుగర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా గుండెజబ్బులు, కిడ్నీ సమస్యలు, కీళ్ల నొప్పులతో బాధ పడుతుంటారు. అలాంటివారిని దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన బలవర్థకమైన ఆహారం జెరిటిన్-డి. గతంలో పాలల్లో కలుపుకొని త్రాగేందుకు పౌడర్‌లు ఎన్నో వచ్చినా జెరిటిన్-డికి మాత్రం ఒక ప్రత్యేకత వుంది. అన్నిరకాల జబ్బులను




షుగర్ రోగులపాలిట సంజీవని జెరిటిన్-డి.

దరిచేరనీయకుండా చూడడంతోపాటు శరీరానికి కావలసిన అన్నిరకాల పోషకాలను అందిస్తుంది. సోయా ప్రొటీన్, గ్లూకోమినా, కోబాల్ అమిన్, ఫైబర్ లాంటి పలు పోషక పదార్థాలు జెరిటిన్-డిలో పుష్కలంగా వుండడంతో దీనిని రోజూ తీసుకొన్నట్లయితే శరీరానికి కావలసిన పోషకాలు తగినమోతాదులో లభిస్తాయని వైద్యులు చెబుతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులలో అధిక సంఖ్యాకులకు హార్ట్‌ఎటాక్ రావడాన్ని అరికడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సోయా బాగా పని చేస్తుండడం వలన గుండె సంబంధిత రుగ్మతలు తగ్గుముఖం పడతాయి. కీళ్లనొప్పులతో పలువురు డయాబెటీస్ రోగులు బాధ పడుతుంటారు. జాయింట్లలో కార్టిలైజ్ అరిగి పోవడం వలన ఈ సమస్య వస్తుంటుంది. దీనిని నివారించేందుకు జెరిటిన్-డిలో వుండే గ్లూకోమినా తగిన రీతిలో పనిచేస్తుంది. ఇక పీచు పదార్థాలు శరీరానికి ఎంతటి మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. అలాంటి ఫైబర్ జెరిటిన్-డిలో పుష్కలంగా దొరుకుతున్నది. ఈ పౌడర్‌ను ఒక మందుగా కాకుండా ఆహారంగా భావించి తీసుకొన్నట్లయితే శరీరానికి తగిన బలం చేకూరుతుందని కంపెనీ ప్రతినిధులు చెప్తున్నారు.

# సింహపురి రోడ్ల సొగసు చూడతరమా!



శాంతినగర్ కూడలి.. సింధూర నర్సింగ్ హోం ఎదురుగా..







మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం, బొల్లినేని హాస్పిటల్‌ల మధ్య ఋరువైపులా దెబ్బతిన్న రోడ్లు.

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06


# ఉగ్రవాదుల అడ్డాగా పాతబస్తీ!

హైదరాబాద్ పాతబస్తీలో తల దాచుకొన్న ఉగ్రవాదుల నుంచి నగర ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే సత్తా రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు యంత్రాంగానికి వుందా అన్న చర్చ జనంలో నడుస్తున్నది. దేశంలో ఎక్కడ ఏ తీవ్రవాద ఘటన జరిగినా దాని మూలాలు హైదరాబాద్ పాతబస్తీలో వెలికి వస్తున్నాయి. ఎక్కడెక్కడో దారుణమైన ఉగ్రవాద నేరాలు చేసే నేరస్తులు కన్నంలో ఎలుకల వలె పాతబస్తీ సందు గొందులలో దూరి పోతున్నారు. పాతబస్తీ మీద ప్రభుత్వానికి కానీ, పోలీసుకు కానీ కనీసపాటి అదుపు కూడా లేదన్నది ఎవరూ కాదనలేని నిజం. అక్కడి సామాజిక, రాజకీయ వాతావరణం అందుకు కారణం.

దరిద్ర దేవతకు స్థిర నివాసం - పాతబస్తీ. పూటకు గతిలేని నిరుపేద ప్రజలు లక్షల సంఖ్యలో అత్యంత దయనీయ పరిస్థితులలో నివసిస్తున్నారక్కడ. చదువుసంధ్యలు వారి వంటికి పట్టవు. మత ఛాందసత్వం వారి నరనరాలలో జీర్ణించుకొని పోయివుంది. నలభై ఏళ్ల నుంచి పాతబస్తీని తమ రాజకీయ దుర్గంగా మలచుకొన్న మజ్లీస్ పార్టీ, ఆ ప్రాంతం ప్రజలలో ఆర్థిక పురోగతిని నిరోధించడం విశేషం. అక్కడి ప్రజలు చదువు సంధ్యలు నేర్చుకొని చైతన్యవంతులైతే తమ రాజకీయ ఆధిపత్యానికి గండి పడుతుందన్న భయంతో అక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమమూ అమలు జరపకుండా ఏదో ఒక నెపంతో ఆటంకపరుస్తూ వస్తున్నది. ఈ ప్రాంతానికి ఏ అధికారి రావాలన్నా వారి అనుమతి కావాలి. వారికి చెప్పకుండా వస్తే, రాష్ట్ర మంత్రులను కూడా తరిమి తరిమి కొడతారు. ప్రత్యక్షంగా దాడులు చేస్తారు. చంద్రబాబు హయాంలో ఈ రౌడీరాజ్యాన్ని నిర్మూలించడానికి కొంత ప్రయత్నం జరిగింది. అయితే రాజశేఖర రెడ్డి వచ్చిన తర్వాత మజ్లిస్ పెత్తనాన్ని అధికారికం చేశారు. త్వరలో జరుగనున్న హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలతోపాటు, రేపటి శాసన సభ ఎన్నికలలో కూడా మజ్లిస్‌తో అనధికార ఎన్నికల పొత్తుకు సిద్ధమౌతున్నాడు ముఖ్యమంత్రి. గత ఎన్నికలలో కూడా అదే జరిగింది. దీన్ని అలుసుగా తీసుకొని మజ్లిస్ నాయకులు పాతబస్తీకి తామే నిజాం రాజులమన్నట్లు వ్యవహరిస్తున్నారు.

ఇది రాజకీయ దర్పం వరకు పరిమితమైతే పెద్దగా అభ్యంతరం చెప్పనవసరం లేదు. తమ పార్టీ కార్యకర్తలకు రక్షణ పేరుతో పాతబస్తీలో పోలీసు యంత్రాంగానికి సంకెళ్లు బిగిస్తున్నారు ఒవైసీ సోదరులు. వారి అనుమతి లేకుండా ఎవరినీ అరెస్టు చేయడానికి లేదు. పోలీసులు ఎవరి ఇళ్ల మీద దాడులు చేయడానికి లేదు. ఏ అధికారి అయినా సాహసించి ఉగ్రవాదుల వేట జరిపితే, క్షణాలలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చేస్తుంది. తెలుగు క్రైం సినిమా సన్నివేశాలు ప్రతిరోజూ ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి అక్కడ.


వికారుద్దీన్ బృందం జరిపిన కాల్పుల్లో గాయపడ్డ కానిస్టేబుల్.

> 3తేది పోలీసులపై కాల్పులు జరిపి పారిపోయిన వికారుద్దీన్ ఉగ్రవాది కాదని శాసనసభలో సర్టిఫికేట్ ఇచ్చాడు మజ్లిస్‌నేత అక్బరుద్దీన్ ఒవైసీ. ఒక నేరస్తుడు ఉగ్రవాదా, కాదా అనే నిర్ణయం రాజకీయవాదులు, అదీ శాసనసభలో చేసే పరిస్థితి ఏర్పడితే ఇక ఏ పోలీసు అధికారి స్వేచ్ఛగా పని చేయగలడు?


కాల్పులకు పాతబస్తీలో పోగైన జనం.

హైదరాబాద్ నగరంలో గత నాలుగేళ్లలో జరిగిన ఉగ్రవాద దుర్ఘటనలు ఒక్కదానిలోనూ నేరస్తులను పట్టుకోలేక పోవడానికి కారణం పోలీసు మీద ఉన్న ఆ ఆంక్షలేనని ఒప్పుకోక తప్పదు. గుజరాత్‌లో బాంబు దాడులు జరిపిన నేరస్తులను అక్కడ పోలీసులు వచ్చి, క్షణాలలో పట్టుకొని వెళ్లిపోయారు. కానీ హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి మాత్రం మన పోలీసు ఒక్క నేరస్తుడినీ బంధించలేదు. ఓట్ల కోసం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు హేయమైన, జాతి ద్రోహంతో సమానమైన పోకడ అవలంభిస్తుండడంతో, పోలీసు సిబ్బంది కూడా నేరస్తులతో లాలూచీపడి పోతున్నారు. పాతబస్తీలో పనిచేసే ప్రతి పోలీసు ఉద్యోగికి నేరస్తులతో నేర సంఘటనలతో సంబంధాలున్నాయనడం ఆరోపణ కాదు, నిజం.

ఈ నేపథ్యంలో ముంబాయి ఘోరం జరిగింది. హైదరాబాద్ పోలీసు వ్యవస్థ అసమర్థత మీద జాతి మొత్తం దృష్టి పెడుతున్నది. హైదరాబాద్ పాతబస్తీని జల్లెడ పడితే తప్ప, దేశం నుంచి ఉగ్రవాదాన్ని తరిమి వేయడం అసాధ్యమని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది మన పోలీసుకు చాలా అవమానకరంగా వుంది. వారి మీద ఒత్తిడి కూడా పెరిగిపోతున్నది. కానీ ముఖ్యమంత్రిలో కానీ, హోంమంత్రిలో కానీ మార్పు రావడం లేదు.

3తేది పట్టపగలు వికారుద్దీన్ అనే ఉగ్రవాది హైదరాబాద్ పోలీసుల మీద కాల్పులు జరిపి పారిపోవడం మన పోలీసు అసమర్థతను మరొకసారి లోకానికి చాటి చెప్పింది. ఏడాదిన్నర నుంచి పరారీలో వున్న తీవ్రవాది పోడిడి లభిస్తే, పటిష్టమైన వ్యూహంతో, సిబ్బందితో వెళ్లి పట్టుకోవాల్సిన పోలీసులు చేతిలో లాఠీ కూడా లేని కానిస్టేబుళ్లను పంపారు. ఆ తీవ్రవాది వారిని తుపాకితో కాల్చి పారిపోయాడు. ఈ సంఘటన దేశం మొత్తం మీద పోలీసు పరువు తీసింది. ఇక్కడ గమనించవల్సిన విషయం, వికారుద్దీన్‌కు స్థాని

తొరువ 14 పేజీలో




